


ఏడు గంటల లోపే ఛేదించి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 12 జూన్ , 2025 | పేజీలు : 06


# భూ భారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం

## కేసారం గ్రామంలో కలెక్టర్ విస్తృత పర్యటన

## 24వ షాప్ దుకాణాన్ని పరిశీలన

## పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

## రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును పరిశీలించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో చౌకదుకాణం, అంగన్‌వాడీ సెంటర్, పల్లెదావఖానలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ బుధవారం అకస్మికంగా పరిశీలించారు. గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని 24వ షాపు చౌకదుకాణాన్ని పరిశీలించి సన్నబియ్యం పంపిణీ వివరాలను డీలర్ గొర్ల గన్నారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. షాపులో మొత్తం 735 రేషన్‌కార్డులున్నాయని డీలర్ కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఉన్న 610 రేషన్ దుకాణాలను 17,577 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ కోసం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కేసారం గ్రామంలోని రైతువేదికలో జరుగుతున్న భూభారతి రెవిన్యూ సదస్సులో రైతుల కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవిన్యూ సంబంధించి భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జూన్ 20వ తేదీ వరకు కొనసాగే ఈ రెవిన్యూ సదస్సులో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ భూభారతిలో అధికారులే రెవిన్యూ గ్రామాలకు వెళ్లి గ్రామసభలు నిర్వహిస్తారని, సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చేవారని ఈ కొత్త చట్టంలో తహసిల్దార్ వద్దనే ఎన్నో సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం రూపొందించడం తెలిపారు. మీ సమస్యపై దరఖాస్తు ఇచ్చేటప్పుడు దాని సంబంధించిన పూర్తి వివరాలను కూడా సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఇచ్చిన తర్వాత రసీదు తీసుకొని వెళ్లాలని రైతులకు కలెక్టర్ కోరారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలోఉన్న భూమి పూర్తి విరాలను పుస్తకాలలో ఉండేటట్లుగా భూభారతి తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం రైతు సదస్సుకు వచ్చిన ఉప్పల లింగయ్య సమస్యను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతు వేదికకు పక్కనే ఉన్న కేసారం సెకండ్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీల సంఖ్య, బాలింతల సంఖ్య, పిల్లల వివరాలను అంగన్‌వాడీ టీచర్ చింతసుధాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లె దావఖానను అకస్మికంగా సందర్శించారు. మందుల రిజిస్టర్, హాజరుపట్టికను పరిశీలించారు. గర్భిణీల విరాలు ఏయన్సి రిజిస్టర్‌లో నమోదు చేశారా లేదా పరిశీలించారు. సకాలంలో మందులు గర్భిణీలకు ఐరన్ టాబ్లెట్స్ వారు తీసుకోవాల్సిన ఆహార విషయాలను గర్భిణీలకు వివరించాలన్నారరు. వైద్య సిబ్బంది ప్రజలకు సేవే ధర్మంగా విధులు నిర్వహించాలన్నారు. అన్ని రకా ల మందులు స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నా రు. ఈ అకస్మిక పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డీవో వేణుమాదవ్, తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్, పల్లె దావఖాన సూపర్‌వైజర్ విజయలక్ష్మి , ఎఎన్‌ఎం ఉపేంద్ర పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** భూసమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం రెవెన్యూ సదస్సులలో భాగంగా మండలంలోని ఎపి లింగోటం గ్రామములో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుకు హాజరైనారు. ఈసందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ భూసమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూసమస్యలు ఉన్నట్లాయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, ఒక వేళ ఎవరైనా అందుబాటులో లేకపోతే ఈ నెల ఇరవై తేది వరకు తహాశీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహాశీల్దార్ వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**అంగన్‌వాడీలో పౌష్టికాహారం** : పట్టణంలోని అంగన్వాడి కేంద్రలలో నిర్వహిస్తున్న అమ్మమాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం పట్టణంలోని అంగన్వాడి కేంద్రంను పరిశీలించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, ప్రిస్కూల్ పిల్లల తల్లిదండ్రులతో ఆమె మాట్లాడారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ కూడా అంగన్వాడిలో నముదు అయ్యేలా చూడాలని , ప్రైవేట్ స్కూలుకు వెళ్లకుండా అంగన్వాడీ కి పంపించేలా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం లభింస్తుందని కలెక్టర్ వారికి వివరించారు.

# హలంపట్టి.. పొలం దున్నిన మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్):** తొలకరి చినుకులు పడుతుండటంతో సూర్యాపేట జిల్లాలో రైతులు ఉత్సాహంగా ఏరువాక పౌర్ణమి పండుగను జరుపుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ (ఎస్) మండలంలోని నెమ్మికల్ లో నిర్వహించిన ఏరువాక పౌర్ణమిలో పూజల్లో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాడికి పూజలు చేశారు. అనంతరం నాగలిపట్టి పొలం దున్నారు. విస్తారమైన వర్షాలతో నదులన్ని నిండి పంట భూముల్లో సిరుల పంటలు పండాలని, రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లివిరవాలని ఆకాంక్షిస్తూ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



# దైవ చింతనతోనే ప్రశాంతత

**ప్రజాపక్షం/చందంపేట:** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో ప్రతి సంవత్సరం జూన్ 11న నిర్వహించే వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, మండల వైస్ ఎంపిపి జాలే ప్రేమలతరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాములు పొందాలని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వెంకటేశ్వర స్వామి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటయ్య, యాదయ్య, అంకులు, తిరుపతయ్య, మహేష్, బుచ్చయ్య, మారయ్య, అంజయ్య పాల్గొన్నారు.



# నిత్యం వెలుగుతున్న వీధి దీపాలు..

## విలువైన విద్యుత్తు...ప్రజాధనం వృథా...

**ప్రజాపక్షం/నందికొండ:** రాత్రిపూట వెలగాల్సిన వీధి దీపాలు పట్టపగలే దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్ముతున్నాయి వివరాల్లోకి వెళితే నందికొండ మున్సిపాలిటీ పరిధిలోనివార్డులలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. కొన్ని వార్డులలో సంవత్సరాల తరబడి వీధి దీపాలు మరమ్మతులకు గురైనాకూడా పట్టించుకునేవారే కరవయ్యారు. పని చేస్తున్నవి కూడా చాలా ప్రాంతాల్లో పగటి పూట వెలుగుతూ విద్యుత్తు దుబారాతో పాటు ప్రజాధనం దుర్వినియోగమ వుతోంది. కొన్ని వార్డులలో నిరంతరం పట్టపగలు వీధిదీపాలు వెలుగుతుంటే కొన్ని వార్డులలో వీధిదీపాలు వెలగక చీకట్లు రాజ్యమేలుతున్నాయి. ఫలితంగా స్థానికులు ఆయా ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అంధకారంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది లక్షలు వెచ్చించి ఆటోమేటిక్ టైమర్ స్విచ్ బోర్డులు,విడి పరికరాలు కొనుగోలు చేసినా వాటిని పర్యవేక్షించడంలో అధికారులు పూర్తిగావిపలమవుతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను వివరణ కోరగా వీధి దీపాల నిర్వహణతో మాకు సంబంధం లేదని అది మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పనిచేస్తాయని, వాటికి సంబంధించిన బిల్లులు కూడా మున్సిపాలిటీ చెల్లిస్తుందని తెలిపారు



ఇలా పగలు రాత్రి అని తేడా లేకుండా విధి దీపాలు వెలుగుతూ ఉంటే ప్రజాధనంతోపాటు వేలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తున్నా విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వృధా విద్యుత్తు వలన లక్షల రూపాయల విద్యుత్ బిల్లుల భారం మున్సిపాలిటీ పై పడుతుంది.ఒక వైపు మున్సిపాలిటీ కి ఆదాయ వనరులు లేక నిధుల లేమితో సతమతమవుతూ ఉంటే ఈ విధంగా విద్యుత్తును దుబారా చేయడం ఎంతవరకు సబబు అని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి మున్సిపాలిటీ లోని వార్డులలో ఇలా వీధి దీపాలు నిరంతరం వెలగకుండా చూసి విద్యుత్తు వృధాకాకుండా ఆపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శివాజీనాయక్

**ప్రజాపక్షం/మునగాల:** బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా మునగాల మండల కేంద్రానికి చెందిన వేట శివాజీని నియమిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య బుధవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వేట శివాజీ మాట్లాడుతూ యువతరాన్ని ఉద్యమంలోకి తీసుకొని ఉద్యమ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. నా నియమాకానికి సహకరించిన బిసి సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్‌కుమార్, బిసి విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నీలం వెంకటేష్, బుచ్చయ్య, సురేష్, నవీన్ పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన




**ప్రజాపక్షం/చివ్వెంల:** ఎస్‌బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కీంల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎస్‌బిఐ బ్యాంకు అగ్రిఫీల్డ్ ఆఫీసర్ కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు, ప్రజలకు ఎస్‌బిఐ బ్యాంకు నిర్వహించే స్కీంలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు బ్యాంకులో తీసుకొన్న లోన్లు సంవత్సరంలోపు రెన్యూవల్ చేసుకున్నట్లయితే తక్కువ వడ్డీ పడుతుందని దాని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కీంలకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు బ్యాంకు ఇన్సూరెన్స్ ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌వోఎస్‌లు నాగయ్య, సతీష్, సాబీర్, రైతులు పాల్గొన్నారు.

## యూనిఫాం సిద్ధం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ ప్రభుత్వం మహిళ శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసించు విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాంసు కుట్టే బాధ్యతను మహిళ పొదుపు సంఘాల వారికి అప్పచెప్పి స్కూల్ యూనిఫాం కుట్టించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. పట్టణ పరిధిలోని 43 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 3633 జతల యూనిఫాంసును స్కూల్ ప్రారంభానికి ముందే కుట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఎండి గౌసుద్దీన్, మెప్మా టిఎంసి శ్వేత, మెప్మా సిబ్బంది, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీలో ‘ఎగ్ బిర్యానీ’...మాదిరెడ్డి రేణుక

**ప్రజాపక్షం/డిండి :** అంగన్‌వాడీ సెంటర్లో వారానికి ఒక రోజు 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల చిన్నారులకు, గర్భిణి, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రంలో ఒక పూట సంపూర్ణ భోజనం అందించే విధంగా మార్పులు ప్రభుత్వం చేసిందని ఐసిడిఎస్ డిండి సెక్టార్ సూపర్‌వైజర్ మాదిరెడ్డి రేణుక తెలిపారు. బుధవారం చిన్న పిల్లలకు, గర్భిణిలు, బాలింతలకు పోషకాహార లోపం నివారించడం కోసం సమతుల ఆహారంలో భాగంగా ఎగ్ బిర్యాని అందించబడుతుందని 3 నుండి 6 సంవత్సరాల చిన్నారులకు (నర్సరీ, ఎల్‌కేజి, యూకేజి) పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీ సెంటర్లో అందించబడుతుందని చిన్నారులకు ఫ్రీ బుక్స్, ఫ్రీ యూనిఫాం, ఫ్రీ ఆట వస్తువులు, ఆట పాటల ద్వారా విద్యను అందించడం



జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్‌వాడీ సెంటర్‌లను ఉపయోగించుకోవాలని అన్నారు. నిరంతరం పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, వారికి ఇమినైజేషన్ పర్యవేక్షించడం జరుగుతుందని, తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపాలని సూచించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన యువకులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు అకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నశింపేట గ్రామానికి చెందిన 20 మంది యువకులు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ఎల్లయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటుసాకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్, బిజేపి పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బూటకపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, ఎల్లయ్య, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌స్థాయి విద్యను అందిస్తాం



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను ప్రతి విద్యార్థికి అందిస్తామని కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. బుధవారం బడిబాటలో భాగంగా కోదాడ పట్టణంలోని బొడ్రాయి బజార్, కూరగాయల మార్కెట్ నందు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడుగుడ్లు, మెడికల్ చెకప్, చదువుతో పాటు సంస్కారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టడం జరుగుతుందని అన్నారు. తమ పాఠశాలలో ఉన్న వసతులు, సౌకర్యాలు, పోకస్ పెడుతున్న అంశాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ పిల్లలను మా పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగయ్య, రామకృష్ణ, వీరబ్రహ్మాచారి, బ్రహ్మానందం, జానకిరాం, రవి పాల్గొన్నారు.

## పెంచిన బస్సు పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను విద్యార్థులకు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని, రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు కళాశాలలకు పాఠశాలలకు రావడానికి ఉపయోగించే బస్సు పాస్ చార్జీలను పెంచి విద్యార్థుల పైన భారం వేయడమంటే విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి విద్యకి దూరం చేయడమే అని అన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు బహుమతి అని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలోని విద్యార్థులు కనబడడం లేదా అని ఆ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా కెసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నడుస్తుందని ఆరోపించారు. తక్షణమే పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి గోదా పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మాజీ సర్పంచ్ కాయాస బుచ్చిరెడ్డి తమ్ముడు కామ్రేడ్ యాది రెడ్డి శనివారం మరణించినారు. వారి కుటుంబాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పరామర్శించి సానుభూతి తెలియజేశారు. సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల సమితి నాయకులు యాస బుచ్చిరెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, ఎల్లంకి మహేష్ పాల్గొన్నారు.





## బిటి-3 విత్తనాలు రైతులు నాటొద్దు

**ప్రజాపక్షం/మునగాల:** రైతులు బిటి3 పత్తి విత్తనాలను ఎవరు కొనుగోలు చేయవద్దని, వాటిని అమ్మినా, కొనినా నేరమేనని మునగాల మండల వ్యవసాయ అధికారి బి.రాజు అన్నారు. బుధవారం మండలంలోని నర్సింహులగూడెం, జగన్నాధపురం, మునగాలలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది రైతులు ఇతర రాష్ట్రాల నుండి ప్రభుత్వంచే నిషేదించబడిన బిటి3 పత్తి విత్తనాలను కొనుగోలు చేసి పొలంలో గింజలను పెడుతున్నారని, ఆ పొలంలో పనిచేసిన వారికి క్యాన్సర్, చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కూలి పనిచేసే వారు బిటి3 పత్తి విత్తనాలు నాటవద్దని సూచించారు. మీ గ్రామంలోని ఎవరైనా వ్యక్తులు, బయట నుండి వచ్చిన వ్యక్తులు గాని తెలిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన బిటి2 విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారలు పాల్గొన్నారు.

## జెండా దిమ్మెలు నిర్మాణం చేయాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి గ్రామంలో జెండా దిమ్మెల నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్‌బాబు, జిల్లా ఇన్‌ఛార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి లు అన్నారు. బుధవారం చివ్వెంల మండల కేంద్రంలోని కమిటి హాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల కమిటి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేశాడని, ప్రతి సంక్షేమ పథకంలో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు. మాదిగ జాతికోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొంగల సతీష్, చెరుకుపల్లి కిరణ్, చెరుకుపల్లి సతీష్, మెరిగ ఈదయ్య, మోహన్, సిరపంగి శ్రీకాంత్, గోపిచంద్, కత్తి మనోజ్, కొత్తి గోపిచంద్, బొడ్డు జాని పాల్గొన్నారు.

## ఆటపాటలతో కూడిన విద్యతో చిన్నారుల్లో శారీరక, మానసిక అభివృద్ధి

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించడంతో చిన్నారుల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందని డిడబ్ల్యూవో కె.నర్సింహారావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించాలన్నారు. కేంద్రాల్లో విద్యార్థులకు యూనిఫామ్స్, ఫ్రీస్కూల్ బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముందుగా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో సుబ్బలక్ష్మి , సూపర్‌వైజర్ వీరమ్మ, ఏఎన్ఎం పద్మజ, అంగన్‌వాడీ టీచర్లు రమణ, సుజాత, ఆశా వర్కర్లు అర్చన, వెంకటమ్మ, సునీత, స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## మురికి కాల్వ పూడికతీత

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 10వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ శ్రీ రామలింగం ఆదేశానుసారం పట్టణంలోని స్థానిక 28వ వార్డు యందు ఉన్నటువంటి మురికి కాలువ యందు (డీసిల్టేషన్ ఆఫ్ డ్రైన్స్) కాల్వల యొక్క పూడిక తీత పనులను చేయించారు. వార్డు నెం. 3, 8, 24, 25, 33లలో ప్రతి ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తలను వేరు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ క్లినిక్



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం గ్రామంలోనీ సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ (ఎల్ఎస్‌యుఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాల పై ఇంఛార్జితో చర్చించి, బోజన నాణ్యత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జిలు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి ఉన్నారు.

## రైతులకు సమాచారం ఇవ్వకుండానే రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించన భూ భారతి రెవిన్యూ సదస్సును రైతులకు ముందస్తుగా ఎలాంటి సమాచారం అందించకుండానే రెవిన్యూ సదస్సును నిర్వహించడం ఎమిటని బిజెపి చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అధికారులను ప్రశ్నించారు. బుధవారం ఆయన చండూరులో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణి వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులు భూ భారతి వలన భూ సమస్యలు తీరుతాయని ఆశతో ఎదురుచూస్తుంటే రైతులకు సమాచారం అందించకుండ రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. ఇప్పటికైన ముందస్తు సమాచారం అందించి ,గ్రామంలో టాం టాం వేయించి రెవిస్యూ సదస్సును నిర్వహించాలని సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమిటి వీరేశం , జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూతరాజు శ్రీహరి , పార్టీ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే అంటే గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో దళిత ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. గతంలో మాట్లాడిన వీడియోను వెలికి తీసి తను మాట్లాడకున్న మాట్లాడినట్లు మార్ఫింగ్ చేసి ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన రంగయ్య గౌడ్, తిరుమలగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాని, శంకు యాదవ్, శాలిగౌరారం మండలం ఉట్కూరు గ్రామానికి చెందిన ఐ మీడియా వేముల పాండు, తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన ఎండి



మాజిక్ బద్దం నాగార్జున రెడ్డి లపై కేసు నమోదు చేసి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మేకల పవన్, కాంగ్రెస్ నాయకులు బాలెంల మహేందర్, మందుల సోమన్నలు స్థానిక అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పాశం సత్యనారాయణ, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, గోలి రాంరెడ్డి, డప్పు వెంకన్న, ప్రశాంత్, నిఖిల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆండెం సంజీవరెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ధనవంతురి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సమస్త గత నిర్మాణ సన్నాహక సమావేశం పిఆర్‌జి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పంచాయతీ వార్డు మెంబర్ నుండి జిల్లా పరిషత్ మెంబర్ వరకు గెలుపు



కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదవి కోసం కార్యకర్తల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు. పంజాల రామాంజనేయులు గౌడ్, ఫోటోల శ్యామ్ గౌడ్, టంటం లక్ష్మ య్య, కొమ్మిడి సుభాష్ రెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తనాల ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, ఎరువుల నిలువలను పరిశీలించారు. విత్తన దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు



విక్రయిస్తే పిడియాక్ట్ కేసు నమోదు చేస్తామని అన్నారు. ఆయన వెంట తుంగతుర్తి ఎడిఎ రమేష్, ఎవో మురళిబాబు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**ప్రజాపక్షం/డిండి;** తొలకరి చినుకులు పడి భూమి మొత్తబడిన తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు జరుపుకునే పండుగ ఏరువాక పౌర్ణమిని బుధవారం డిండి పట్టణంలో గ్రామ రైతులు మొట్ట మొదటి సారిగా రైతు నేస్తం డిండి వారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రైతులు పశువులను పూల దండలతో అలంకరించి కాడి, నాగలి పూజ చేసిభూమి పూజ నిర్వహించిన అనంతరం డిండి గ్రామపురవీదుల గుండా ఎడ్ల బండ్లతో డప్పు మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితులతో స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ధరణి పూజ కార్యక్రమం నిర్వహించి స్థానిక రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం సభ్యుల భయ్యా మల్లయ్య, నల్లగంతుల రవి, తిరుపతయ్య, రాకేష్‌రెడ్డి, రాజు, సైదులు, మల్లయ్య, రాజు, వెంకటేష్, కిషన్, పర్వతాలు,



## విత్తనాలు ఎంఆర్‌పి ధరకే అమ్మాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎరువులు, ఫర్టిలైజర్ డీలర్లు విత్తనాలను ఎంఆర్‌పి ధరకే అమ్మాలని విజిలేన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ ఎస్‌కే. గౌస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎరువులను ఈ పోస్ యంత్రాల ద్వారా మాత్రమే అమ్మాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను లైసెన్స్ గల డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు తప్పకుండా డీలర్ల వద్ద నుండి రశీదు తీసుకోవాలని అన్నారు. పంట దిగుబడి వచ్చేంత వరకు రశీదులు భద్రపరుచుకోవాలని అన్నారు. పంటకు నష్టం వాటిల్లినట్లయితే రశీదుల ద్వారా పంట నష్ట పరిహారం కోరవచ్చని అన్నారు. ఆయన వెంట ఏవో జానకిరాములు, ఏఈఈ సుభాష్, హెడ్ కానిస్టేబుల్ నర్సింహారెడ్డి, పిసి మధు, ఏఈవోలు సురేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు సముచిత స్థానం కాంగ్రెస్‌లోనే సాధ్యం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కాంగ్రెస్ పార్టీతోనే అంతర్గత ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విధానాన్ని అనురించడం వల్లనే ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక బలహీనవర్గాల వ్యక్తిలకు మంత్రి పదవి లభించిందని బర్రె జహంగీర్ అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ 23వ వార్డు ఇంద్రానగర్‌లో ప్రజల్లోకి కాంగ్రెస్ తీసుకుపోయే సమావేశంలో అన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల వారికి ప్రాతినిధ్యం ఇచ్చి బలోపేతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పడిగల ప్రదీప్ రేణుక కాంగ్రెస్ నాయకులు మైలారం వెంకటేష్, దాసరి మధు, బర్రె ప్రభాకర్, బొల్లెపల్లి అశోక్, గొంగటి పరమేశ్వరి, గొంగటి సాయి, భూషపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** స్థానిక ఎలక్షన్లలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కురీ అశోక్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా పార్టీ ఆఫీసు లో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల సంకల్పంతో సహకారం మండల కార్య శాఖ నిర్వహించడం జరిగింది. అలాగే భువనగిరి మండల కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా తోటకూరి అశోక్ యాదవ్, వెంకటేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ లను జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమం కన్వీనర్ వడ్డెర వెంకటేష్, కోకన్వీనర్ వెంకటేష్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్, జిల్లా కార్యదర్శి వైజయంతి, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని గాంధీనగర్ సెక్టార్, పాపోసుల దిబ్బ3 అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో రేఖల మమత చిన్నారులకు పూలు అందించి అంగన్‌వాడి కేంద్రానికి రావాలని కోరారు. అనంతరం ఆమె వీదుల్లో ర్యాలి నిర్వహించి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నజీమాబేగం, కవిత, అంగన్‌వాడి టీచర్లు అరుణ, ధనలక్ష్మి, ఉమారాని, నాగమణి, నిర్మల, ప్రమీల, ఆశా వర్కర్ రజిత, హెల్పర్ లక్ష్మి కాంతం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** అమ్మ మాట, అంగన్వాడి బాట మర్రిగూడలో బుధవారం మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మర్రిగూడ లోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట, అంగన్వాడి బాట నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా సిడిపిఓ సక్కుబాయి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహిస్తున్నామన్నారు. సూపర్వైజర్ ముమ్మడి యశోద మాట్లాడుతూ చిన్నారులు ఉన్న ఇంటికి ర్యాలీగా వెళ్లి తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఎగ్గు బిరియాని, చిన్నారులకు, తల్లులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, శ్రీలత, ఎం ఈ ఓ శ్రీనివాస్, డిటి చంద్రశేఖర్. ఏ పీఎం, వెంకట్ రామ్, పంచాయితీ కార్యదర్శి, యూసుఫ్, అంగన్వాడీ టీచర్లు, రమాదేవి, విమల దేవి, లక్ష్మి, రా కొండ శోభ, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వస్తాకొండూరు గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ జ్యోత్స్న పాల్గొని గ్రామంలో అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్, టీచర్లు పద్మ, రమ, రాజమణి, ఆయా స్వరూన, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** మండలంలోని ఎంపీ యుపిఎస్ కొండాపురం అంగన్వాడీ సెంటర్ భాగస్వామ్యంతో బుధవారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూతం ముత్యాలు , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని గ్రామంలో తిరుగుతూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భగవంతరెడ్డి , జె.పావని, ఆశా వర్కర్ చేరుపల్లి మాధవి, వివో దొంతగాని శశికళ, హెల్పర్ అండాలు , తల్లిదండ్రులు,విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ అంగన్వాడి సెంటర్‌లో బుధవారం అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుంకరి పార్వతమ్మ, మేడిపల్లి భాగ్యమ్మ , సుహాసిని , ఆశావర్కర్లు, ఆయాలు , చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నిడమనూరు:** అమ్మ ఒడి అంగన్వాడి బడి అని ఐదేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడి బడిలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉదయశ్రీ సూచించారు, అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నిడమనూరు మండల కేంద్రంలోని 5వ అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి అయిదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ సువర్ణ, సూపర్వైజర్ సైదా బేగం,అంగన్ వాడి టీచర్లు రాజేశ్వరి సునీత అలివేలు ఐదేళ్ల లోపు పిల్లలు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/వేములపల్లి:** మండలంలోనీ ఎన్ఎస్పి క్యాంపు అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని ,గ్రామ పెద్దలు మాలీ కాంత రెడ్డి , రావు ఎల్లారెడ్డి రేగటి రవీందర్ రెడ్డి, నార్ల కంటి సుధాకర్,హెల్త్ సూపర్వైజర్ శాంతా అంగన్వాడీ టీచర్స్ శోభారాణి ,రోజా ,జయమ్మ శశికళ ,రజిత పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని లక్ష్మీ దేవి కాల్వ గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ భాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ సూపర్ వైజర్ మధురమ్మ అంగన్వాడీ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





## శివాలయం రాజగోపురం నిర్మాణానికి కృషి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లో వేంచేసిన శ్రీపార్వతీ సహిత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో రాజగోపురం,ప్రహరీ గోడ,కల్యాణ మండపంల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు శివాలయం భక్త బృందం ప్రతినిధి గజ్జి ప్రభాకర్ తెలిపారు. బుధవారం శివాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల వ్యయంతో రాజగోపురం,ప్రహరీగోడ,డ్రైనేజీ పనులతో పాటు దేవాలయం ప్రాంగణంలో సిసి రోడ్లులను నిర్మాంచనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఆలయంలోని పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి,గుండా శ్రీనివాసరావు,కంచర్ల శ్రీనివాసరెడ్డి, చిన్నం శ్రీనివాసరావు,కె.నాగేశ్వర్,మల్లిఖార్జున్‌రావు,వేముల బాలరాజు,వెంకటేశ్వర్లు,పల్లపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : విద్యార్థిని విద్యార్థులు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు అన్నారు. బుధవారం వేసవి క్రీడా శిక్షణ శిబిరము కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని క్రీడకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ క్యాంపు అనంతరం క్రీడాకారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మన్, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ ఏదునూరి మల్లేశం, జిల్లా ఖో ఖో ఆర్గనైజర్ సెక్రెటరీ పల్లె రమేష్ రెడ్డి, బోల్లేపల్లి అశోక్, బతుక అశోక్, ఇంచార్జ్ కోచ్ పిట్టల అంజయ్య, పిట్టల శ్రీశైలం, సందీప్, సాయినాథ్, భార్గవి, వర్షిత, సోహెల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా మేళ్ల సాయికుమార్

**ప్రజాపక్షం/డిండి;** భారతీయ జనతా పార్టీ డిండి మండల ఉపాధ్యక్షులుగా మేళ్ల సాయికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో డిండి మండల ఉపాధ్యక్షులుగా బాధ్యత ఇచ్చినందుకు పార్టీ కోసం, పార్టీ ఎదుగుదల కోసం కష్టపడి పనిచేసి రాబోయే రోజులలో బిజెపి పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## కస్తూరి చరణ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/చండూరు:** కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కస్తూరి శ్రీ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం ఆయన స్వగృహంలో చండూరు మండలం ఇడికూడ గ్రామానికి చెందిన యువజన సంఘం నాయకుడు పంతంగి గిరిగౌడ్ కస్తూరి చరణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొదుగాల దశరథ , సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో అన్నదానం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ప్రతి నెల అమావాస్య, పౌర్ణమి రోజులను పునస్కరించుకుని అన్నదాన కార్యక్రమములను దేవస్థాన నిర్వహుకులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పౌర్ణమిని పునస్కరించుకుని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంతచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి కాశి విశ్వేశ్వర స్వామి వారికి భకులచే స్వయంగా అభిషేకాలు, నూతన పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరణ చేసి , తదుపరి భక్తులకు స్వామి వారి దివ్య దర్శనం అందించారు. పూజలో భాగంగా గోత్రనామ అర్చనలు చేసి అనంతరం తీర్థప్రసాదాలు ను భక్తులకు అందజేశారు. స్వామి వారికి సమర్పించిన నైవేద్యంను భక్తులందరికి మహా అన్న ప్రసాదంగా వితరణ కార్యక్రమం మధ్యాహ్నం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి హైదరబాద్ కు చెందిన చెన్నోజు శ్రీనివాస్ చారి, నల్లగొండ కు చెందిన ఉమాశంకర్‌లు సహాకరించినట్టు దేవస్థాన మహా అన్న ప్రసాదం కార్య నిర్వహకులు గడగోజు సత్యనారాయణ చారి తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం /నిడమానూరు:** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని నిడమనూరు తాసిల్దార్ జంగాల కృష్ణయ్య రైతులకు సూచించారు, బుధవారం మండల పరిధి మారుపాకలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ సరిహద్దు దారి సమస్యలను రైతులు సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. రికార్డులలో దొర్లిన పొరపాట్లను పాత రికార్డులను పరిశీలించి సరిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, మారుపాకలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఉమ్మడి గ్రామపంచాయతీ రైతుల నుండి విశేష స్పందన కనిపించింది. కాగా రైతులు తెలియక అడిగిన సమస్యలకు జూనియర్ అసిస్టెంట్ సైదులు అసహనంగా వెక్కిరించినట్లుగా సమాధానం చెప్పడంపై రైతులు ఆయనను నిలదీశారు. దీంతో ఆర్ఐ రాజిరెడ్డి రైతులకు సర్ది చెప్పి సమస్యను సద్దుమనిచారు.ఈ కార్యక్రమంల ఆర్ ఐ లు రాజిరెడ్డి, సందీప్,తాజా మాజీ ఎంపీటీసీ సురుగురు చంద్రశేఖర్, చిత్రం జీవన్ రావ్, ఏఈఓ మహేష్, రెవిన్యూ సిబ్బంది మోహన్ కృష్ణ, ఆఫీజ్, అనిల్, సైదులు, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.





## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 19వ వార్డుకు చెందిన డబ్బీకార్ మల్లేష్‌కు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో రూ.56,500 విలువగల సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు కాగా వార్డు ఇన్‌చార్జి బెజ్జం నాగరాజు ఆధ్వర్యంలో చెక్కును లబ్ధిదారుకు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బలు, పట్ట అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు గోదాల జానకిరాంరెడ్డి, లక్ష్మ ణ్, బంటు శ్రీనివాస్, శ్రీనివాస్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీలకు అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/ ఉండవెల్లి:** అలంపూర్ నియోజకవర్గంలోని వంట ఏజెన్సీలకు నిర్వహణ బాధ్యతల్లో నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని భోజనాలు న్నానేతంగా ఉండాలని మండల విద్యాధికారి శివ ప్రసాద్ అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి హైస్కూల్ నందు సమావేశాన్ని నిర్వహించారు.

## పల్లెల్లో పండుగ సందడి

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** ఏరువాక పున్నమి సందర్భంగా పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొల్పబడింది బుధవారం రైతులు పొలాల్లో పనులు చేసుకుంటూ ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. గ్రామ దేవతకు ప్రత్యేక పూజలతో పల్లెల్లోని పిల్లల సైతం పండుగ వాతావరణం కనబడుతుంది. ఉదయం జంతువులకు స్థానాలు చేయించి పేడ తో ఇంటి ముందర నీళ్లు చల్లి ముగ్గులు వేసి అలంకరణతో తీర్చిదిద్దేనారు. ఎద్దులు ఇంటి ముందర పూజ కార్యక్రమాలు చేసిన పొలాల్లోని పంటలు పండించేందుకు ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ దేవుడు కరుణించాలని కటాక్షించాలని కుటుంబ యజమానులు గ్రామ దేవతలకు తప్పెట్లతో నైవేద్యాన్ని సమర్పిన్యామి గ్రామాల్లోని ఏరువాక సందడి ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/మానవపాడుః** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజవకర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో ఏరువాక పౌర్ణమి వ్యవసాయ సీజన్ ప్రారంభానికి సూచికగా జల్లాపురం గ్రామ రైతులు సంబరంగా నిర్వహించుకునే సంప్రదాయ పండుగ. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు మద్దిలేటి గ్రామ పై కావాలి మద్దిలేటి, మన్నెం మద్దిలేటి, నాయిక అయ్యప్ప, వడ్ల వెంకటేశ్, సామాజిక కార్యకర్త శాంతకుమర్, తదితరులు ఉన్నారు.



# ఆటపాటలకు సెలవు...బడిబాటకు అడుగులు..





**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** వేసవి సెలవుల్లో విద్యార్థులు గత 40రోజులు సరదా సరదాగా విహారయాత్రలు, వివిధ గ్రామాలకు వెళ్ళి గడిపిన చిన్నారులు నేటి నుంచి యాంత్రిక జీవనంలోకి అడుగుపెడుతున్నా రు. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠ్యపుస్తకాలు, నోట్స్, బ్యాగులు, యూనిఫామ్స్, షూ కొనుగోలు చేయడానికి వందలాది రూపాయలు మార్కెటుకు తీసుకెళ్తున్నా విద్యార్థికి సరిపోను పుస్తకాలు రావడంలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్ ఫీజులు చెల్లించడంలో జేబులు ఖాళీ అవుతున్నాయి. జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ఆకర్షితులై వెళ్తున్నారు, జిల్లాలో అనేక ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు మాత్రం వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో పాటు నాణ్యమైన విద్య అందించడం లేదని భావించి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. అదే విదంగా ప్రాథమిక విద్యను ఉపాధ్యాయుల కొంత మౌళిక వసతుల లేమి వేదిస్తుంది. జిల్లాలోనీ ప్రాథమిక పాఠశాలల్లో సరిపడ ఉపాధ్యాయులు, కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు లేక ఖాళీగా ఉండటంతో ప్రాథమిక విద్యాబోధన సక్రమంగా సాగడంలేదని విమర్శలు విన్పిస్తున్నాయి. పాఠశాలలకు పక్కా భవనాలు లేక నేల పై పశువుల పాకలో విద్యాబోధన సాగుతుందనీ. ప్రాథమిక పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చే యోచనలో ప్రభుత్వం భావిస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి.

# అకారణంగా యువకుడిపై దాడి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని గంజిగేటు ఎదురుగా ఉన్న కార్పెంటర్ షాపు దగ్గర నిన్న అర్ధరాత్రి మద్యం మత్తులో కొంతమంది వీరంగం సృష్టించారు. వివరాల్లోకి వెళితే మల్దకల్ మండలం, పాల్వాయి గ్రామానికి చెందిన భరత్ కుమార్ అనే వ్యక్తి తన సొంత పనుల నిమిత్తం గద్వాలకు వచ్చి తిరుగు ప్రయాణంలో గంజి రోడ్డు నుంచి వెళ్తుండగా బండిలో పెట్రోల్ అయిపోయి ఒక కర్పెంటర్ షాపు ముందు ఆగిపోవడంతో భరత్‌కుమార్ బండి స్టార్ట్ చేసే ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న కర్పెంటర్ రాముడు తన కుటుంబ సభ్యులు ఇక్కడ మా కుమార్‌తో వాగ్వాదానికి దిగగా తాను ఎంత వారించి చెప్పిన భరత్‌కుమార్ పై రాముడితో పాటు వారి కుటుంబ సభ్యులు దాడి చేశారు. అక్కడి నుండి భరత్‌కుమార్ వెళ్లి గద్వాల పట్టణం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయ్యగా విచారణ నిమిత్తం ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులతో కూడ రాముడు దురుసుగా మాట్లాడుతూ ఒక కానిస్టేబుల్ పై దాడికి యత్నించాడు. పరిస్థితి గమనించి ఎస్ఐ కళ్యాణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని దాడికి యత్నించిన వారిని అదుపులోకి తీసుకుని గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటన సమయంలో దాడి చేసిన రాముడితో పాటు వారి బంధువుల మద్యం మత్తులో ఉన్నారని ఒక వ్యక్తిపై దాడి చేయడమే కాకుండా విచారణకు వెళ్లిన పోలీసులపై దాడి చెయ్యడంతో పాటు వారి విధులకు ఆటంకం కలిగించినందుకు గాను 8 మందిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు.

# అంగన్‌వాడీలో పిల్లలను చేర్పించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సిడిపివో ఖతిజ పిల్లల తల్లి దండ్రులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రెండు, నాలుగవ అంగన్‌వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంను నిర్వహించి కాలనీలలో అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ఆమె ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో ఖతిజ మాట్లాడుతూ పిల్లల విద్యకు మొదటి అడుగు అంగన్‌వాడీ కేంద్రాలని అన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ ప్లే స్కూల్‌కు దీటుగా అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు చదువుతో పాటు మధ్యాహ్న భోజనం, ఆట పాటలతో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే గుడ్లు, పాలు, మధ్యాహ్న భోజనం, బాలామృతాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో సరళ, సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు శోభ, జ్యోతి, ఆయాలు పద్మ, హాసినా, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రైతులకు విక్రయించే విత్తనాలు కల్తీవి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ పద్మావతి అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీ హోదాలో తుర్కపల్లి మండలంలోని అన్ని విత్తన కేంద్రాలను తని ఖీ నిర్వహించారు. డీలర్ల వద్ద క్రయ విక్రయా లు చేసే రిజిష్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఉమ, మోత్కూర్ ఎంఏఓ, తుర్కపల్లి ఏఎస్సై, పోలీస్ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/నందికొండ:** ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు బుధవారం నందికొండ మున్సిపాలిటీ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కృష్ణానదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరలో నెరవేర్చా లనే ఉద్దేశంతో ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వద్ద కృష్ణా నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం మహిళా కార్యదర్శి కాయతి జానకి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉద్యమకారులు,నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి, సల్లోజు శంకరాచారి,మంగళగిరి

## అంగన్‌వాడీలోనే చిన్నారుల సంరక్షణ



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** అంగన్వాడీ కేంద్రాలలోనే చిన్నారుల సంరక్షణ ఉంటుందని, 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ లోనే చేర్పించి ఆట పాటలతో అందించే విద్యా విధానంనకు తల్లిదండ్రులు బాధ్యతతో అంగన్వాడీ లో చేర్పించాలని ఆలేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ జ్యోతి తెలిపారు. ఆమే బుధవారం మోటకొండూర్ మండలం లోని అమ్మనబోలులో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్ర మంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం 2 సంవత్స రాలు నిండిన పిల్లల ఇంటికి వెళ్లి మోటివేషన్ చేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడి టీచర్లు బి.సిద్దమ్మ, ఎం.భాగ్యలక్ష్మి, ఎల్.వసం త తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని భువనగిరి మండల తాసిల్దార్ అంజిరెడ్డి తెలిపారు. బుధవారం భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ఆయన మాట్లాడారు. భూ సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం సాదా బైనమా కేసులు పార్ట్ బిలో చేర్చిన భూ సమస్యలకు సంబంధించి ఆధారాలతో దరఖాస్తు చేస్తే భూ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ సదస్సులను సద్దినం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామాల మాజీ సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ జర్నలిస్టులకు ప్రభు త్వం సత్వరమే ఇండ్ల స్థలాల పట్టాలు అందించాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ బుధవారం వినతిపత్రం అందచేసి మాట్లాడారు. ఇప్పటివరకు జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు అందించకపోవడం దారుణమన్నారు. వెం టనే ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలాల పట్టాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హమీదొద్దిన్, ఎండి.అస్లాం, జి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/కల్లూరు:** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను పంపించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. కల్లూరు మండలం పరిధిలోని ఓబుల్ రావు బంజర్, పా యపూర్, లక్ష్మీ పురం గ్రామాలలో మూతబడిన పాఠశాలలను పున ప్రారంభించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఓబులరావు బంజర్ లో జరిగిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రారంభించిన పాఠశాలను కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత ప్రభుత్వాన్ని దానిని పేర్కొన్నారు. మండలంలో మోతబడిన మూడు పాఠశాలల మౌలిక వసతులు అభివృద్ధి కొరకు రూ 10 లక్షల మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పండుగ వాతావరణం లో కలెక్టర్ పిల్లలతో కలిసి పాఠశాలను పున ప్రారంభించారు ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తుందని పేర్కొన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని దీనికి విద్యఒక్కటే మార్గమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహరీ గోడ, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని గత సంవత్సరం 10 ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 96% ఉత్తీర్ణత ఉంటే ప్రైవేటు పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం మాత్రమే, మెరుగైన ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల్లో సాధిస్తున్నామని గుర్తు చేశారు. పాఠశాల మౌలిక వసతులకు గాను 10 లక్షలు చెక్కును ఆడియో కందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పాఠశాల ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, పాఠశాలకు స్పోర్ట్స్, మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశీలించి తమకు కావలసిన సౌకర్యాలను ప్రతిపాదనలో అందించాలని అంగన్వాడీ సిడిపిఓ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, కల్లూరు ఆర్డిఓ రాజేందర్, ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ పులి సాంబశివుడు, విద్యాశాఖ అధికారి నివేదిత, టిడిపివో సిహెచ్ నిర్మల జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, ఎ ఓ రంజిత్ కుమార్, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోబోటిక్ రీప్లేస్‌మెంట్ విజయవంతం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అడ్వాన్స్ అస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న 63 ఏళ్ల మహిళకు రోబోటిక్ టోటల్ ని రీప్లేస్‌మెంట్ విజయవంతంగా నిర్వహించినట్లు ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయ్‌కృష్ణ తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ ఉదయ్‌కృష్ణ మాట్లాడుతూ ఖమ్మంకు చెందిన 63 ఏళ్ల సత్యవతి జోనోబోయిన అనే మహిళకు దీర్ఘకాలికంగా రెండు మోకాళ్లలో తీవ్రమైన అస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడుతుందని తెలిపారు. మోకాళ్ల నొప్పులతో నడవడానికి ఇబ్బందులు పడుతూ సత్యవతి యశోద ఆసుపత్రికి వచ్చారని ఆయన తెలిపారు. ఆమెకు క్లినికల్ పరీక్షలు నిర్వహించగా రెండు మోకాళ్లలో అధునాతన అస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు గుర్తించామన్నారు. మే 10న తనతో పాటు కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ట్రామా, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ రవీష్ అజ్మీరా ఆధ్వర్యంలో అధునాతన స్మిత్, నెఫ్యూ సివోఆర్ఐ రోబోటిక్ సిస్టంను ఉపయోగించి శస్త్రచికిత్స నిర్వహించినట్లు వారు తెలిపారు. ఉన్నతమైన మన్నిక, తక్కువ బరువు కలిగిన అక్సినియం ప్రోస్థసిస్ ఇంప్లాంట్‌ను ఈ సర్జరీలో ఉపయోగించినట్లు తెలిపారు.రోబోటిక్ కీళ్ల మార్పిడి, బోన్ కట్స్, అమరికలో గతంలో ఎన్నడులేనంత ఖచ్చితంగా చేయడానికి వీలుంటుందన్నారు. ఈ సర్జరీ కీళ్ల జీవిత కాలం, రోగి జీవనశైలి మెరుగుపర్చడంలో ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. సత్యవతి పూర్తిగా కోలుకుందని ఆమెకు సర్జరీ తర్వాత క్వాడ్రిస్ప్స్, హోంస్టింగ్ బలోపేతం మోకాలు ఆర్‌వోఎం వ్యాయామం , వాకర్ సాయంతో నడవడం, ఫిజియోథెరపి వంటి సేవలను అందించామని తెలిపారు. ఆమె ఇప్పుడు లేచి నడవడమే కాకుండా పూర్తి ఆరోగ్యంగా ఉందని ఆమెను డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. యశోద ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా నాలుగు బ్రాంచీలు సికింద్రాబాద్, సోమాజిగూడ, మలక్‌పేటలో అన్ని సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు అనుభవజ్ఞులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతతో అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇటువంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## జాబ్‌మేళాలో 20 మంది ఎంపిక




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్ఆర్ అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 20 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జాకీరుల్లా తెలిపారు. బుధవారం గ్రాడ్యుయేట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ (గీత్), ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 38 మంది పాల్గొనగా వారిలో 20 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వి2ఐటి సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 17 మంది, జస్ట్ డయల్ కంపెనీకి ముగ్గురు ఎంపికైనట్లు కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డా॥ చింతా సుధాకర్ తెలిపారు. జాబ్‌మేళాలో పాల్గొన్న వారికి ప్రిన్సిపాల్ జాకీరుల్లా ఇంటర్వ్యూల్లో పాటించాల్సిన మెళకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గీత్ కో ఆర్డినేటర్ ఫణీంద్రబాబు, టిఎస్‌కెసి మెంటర్ వేలాద్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కట్ల రంగారావుకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** పిసిసి ప్రధాన కార్యదర్శిగా నిన్న నియమితులైన కట్ల రంగారావుని వారి కార్యాలయం నందు వైరా మిషన్ భగీరధ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు గుడిమళ్ల జ్ఞానరత్నం తోటకూర వీరబాబుయాదవ్, అరికట్ల వినయ్, కాజా , ఆంతోటి ఆనందరావు, గుండ్ల నర్సింహారావు, హరికృష్ణ, మల్లబోయిన సైదులు, ధర్మపురి రవితేజ, నవీన్, షేక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలు పున : ప్రారంభం



**ప్రజాపక్షం/వైరా:** నేటి నుండి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. వైరా మండలంలో 48 పాఠశాలలు ఉంటే రెండ పాఠశాలలు మూతబడ్డాయి. 46 పాఠశాలలు నేడు తెరుచుకోనున్నాయి. ఆయా గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులు చేర్పించేందుకు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసే దిశగా చేసిన ప్రయత్నాలు ఫలితాస్తాయా లేదా అనేది నేడు తెలియనుంది. ఎందుకంటే ఉపాధ్యాయులు బడిబాటలో ఇంటికెళ్లిన సమయంలో తమ పిల్లలను పంపిస్తామని చెప్పిన పేరెంట్స్ నేడు పంపిస్తారా పంపించరా అనేది కూడా ఇప్పుడు ఒక చర్చ ఉపాధ్యాయులు నడుస్తుంది.ఏది ఏమైనా నేటి నుంచి ప్రారంభం కానున్న విద్యాసంస్థలు ఏ విధంగా ముందుకు సాగుతాయో మౌలిక వసతులు సాధన ఏ విధంగా ఉంటుందో బడిబాటలో భాగంగా ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వస్తారు వేచిచూడాల్సిందే.

# విద్యుత్ అధికారుల సేవలకు సెల్యూట్..!

**ప్రజాపక్షం/కరకగూడెం:** మండల పరిధిలోని ఒకే విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటిల్లో సిబ్బంది కొరత ఉండటంతో, కష్టపడి చదివి ప్రజలకు మేలు చేయాలని విద్యుత్ లైన్మెన్ గా నరసింహారావు విధులు నిర్వహిస్తున్నారు. విద్యుత్ సరఫ రాలో కీలకంగా వ్యవహరించే క్షేత్రస్థాయి సిబ్బందిలో కరకగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ ఇన్స్పెక్టర్ (1) సిబ్బంది కొరతతో ఆన్ డ్యూటీ వర్కర్లతో సతమతమవుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు.

**కరెంట్ సమస్య..? తక్షణమే పరిష్కారం...**

అత్యవసర శాఖల్లో విద్యుత్ శాఖ కూడా ఒకటి. క్షేత్రస్థాయిలో లైన్ మెన్లు, ఇతర సిబ్బందికి చాలా పని ఉంటుంది. కరెంట్ పోయిందని ఏ సమయంలో వినియోగదారుల నుంచి సమాచారం వచ్చినా తక్షణమే స్పందిస్తారు. విద్యుత్ లైన్లు తెగిపోయినా, స్తంభాలు పడిపోయినా, లైన్లకు చెట్ల కొమ్మలు అడ్డుపడినా, ట్రాన్స్ ఫార్మర్లలో ఫ్యూజ్ సమస్యలు తలెత్తినా, హై ఓల్టేజ్ లో ఓల్టేజ్ సమస్యలు ఏర్పడినా వెంటనే స్పందిస్తారు. మరమ్మతులు చేసి సరఫరాను పునరుద్ధరిస్తుంటారు. లైన్లు తెగిన సమయంలో ప్రాణాలకు తెగించి సిబ్బంది స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేస్తుంటారు. ఈ సమయంలో ఒక్కోసారి ప్రమాదవశాత్తు కింద పడిపో వడం, ఇతర విద్యుత్ ఫీడర్ నుంచి సరఫరా అవడంతో ప్రమాదాల బారిన పడుతుంటారు. మరి కొందరు తీవ్రంగా గాయపడిన మంచానికే పరిమితమయ్యారు. ప్రమాదం పొంచి ఉందని తెలిసినా సిబ్బంది చాలా ధైర్యంగా పగలు, రాత్రి, ఎండ, వానను పట్టించుకోకుండా ఎంత కష్టమైనా పని చేస్తారు. వర్షాకాలం గడియ గడియ గండమే. ప్రధానంగా వర్షాకాలంలో విద్యుత్ సిబ్బంది పని చాలా కష్టతరంగా ఉంటుంది. తుఫాన్లు, వరదలు విపత్కర పరిస్థితులు తలెత్తితే రోజుల తరబడి ఇంటి ముఖం చూసే అవకాశం ఉండదు. దెబ్బతిన్న లైన్లు, కొత్త స్తంభాల ఏర్పాటు పనుల్లో పూర్తిగా నిమగ్నమై సరఫరా పునరుద్ధరణకు శ్రమిస్తుంటారు. అలాగే ఇతర తుపాన్లు, వరదలు వస్తే ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్కడికి వెళ్లి పనులుచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**మండల కేంద్రంలో కాసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోతే చాలు వెంటనే లైన్‌మెన్‌కు ఫోన్ చేసి అన్నా.. కరెంట్ ఎప్పుడొస్తుంది..? అని చాలామంది అడుగుతుంటారు. మనిషి జీవితంలో కరెంట్ ఒక భాగమైపోయింది. విద్యుత్ ఉంటేనే చాలా పనుల వుతున్నాయి. ఒక్కోసారి వివిధ కారణాలతో సరఫరాలో అంతరాయం ఏర్పడుతూ ఉంటుంది. క్షేత్రస్థాయి సిబ్బంది 24 గంటలూ విధుల్లో ఉంటూ వెంటనే పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్న జూనియర్ లైన్మెన్ నరసింహారావు. వీరి ఉద్యోగం చాలా కష్టతరమైంది. విద్యుత్‌కు సంబంధిన ఫిర్యాదుల కొరకు ప్రజలను ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి నెరవేస్తున్న విద్యుత్ అధికారి**

**ఫోన్ వస్తే వెంటనే స్పందించాలి : జూనియర్ లైన్మెన్ నరసింహారావు**

ఇంటికి వచ్చి అన్నం తినే సమయంలో కరెంట్ పోయిందని ఫోన్ వస్తే మధ్యలో వెళ్లిపోయి సమస్యను తీర్చిన సందర్భాలు న్నాయి. రాత్రి నిద్రపోతున్న సమయంలో ఫోన్ వస్తే వెంటనే వెళ్లి ఏ ప్రాంతంలో ఏ ట్రాన్స్ ఫార్మర్ పరిధిలో విద్యుత్‌కు అంతరా యం కలిగిందో గుర్తించి మరమ్మత్తులు చేసి వస్తాం. కొన్ని సందర్భాల్లో కంటి నిండా నిద్ర సమయం, కడుపు నిండా తిండి తినే అవకాశం ఉండదు. కుటుంబ సభ్యులతో సరదాగా బయటకు వెళ్తే కరెంట్ పోయిందని ఫోన్ వస్తే వెంటనే వచ్చేయాలి. వినియోగదారులకు సేవలు అందించినప్పుడే మాకు సంతృప్తికరంగా ఉంటుంది.





జూనియర్ లైన్‌మెన్ నరసింహారావు